క్లుప్తంగా

అప్పలరాజుపేటలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు



అప్పలరాజుపేటలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ లిఖిత

రాజవొమ్మంగి: మండలంలోని అప్పలరాజుపేట గ్రామంలో శనివారం జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 40 మందికి వైద్య సేవలందించినట్టు డాక్టర్ లిఖిత తెలిపారు. వీరిలో బీపీ ఉన్న 18 మందికి, 4 సుగర్ పేషెంట్లకు అవసరమైన మందులు ఇచ్చామన్నారు. ముగ్గురు గర్భిణులను పరీక్షించి ఆరోగ్య జాగ్రత్తలను వివరించి, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా జగనన్న పౌష్టికాహారం తీసుకుంటున్న విషయాలపై ఆరా తీసారు. ఎంఎల్‌హెచ్‌పీ దేవి, ఏఎన్‌ఎంలు గంగాభవానీ, మహేశ్వరి, ఎంపీహెచ్‌ఓ నాగవాసు, 104 డీఈఓ శ్రీనివాస్, ఆశ వర్కర్ రత్నం, వెలుగు వీఓఏ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులు

అరకులోయ రూరల్: మండలంలో పద్మాపురం జంక్షన్ వద్ద ఎస్‌ఐ సంతోష్ ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనపత్రాలు లేకుండా ప్రయాణిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వాహనచోదకులు తప్పనిసరిగా లైసెన్స్ తదితర వాహన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ–క్రాప్ నమోదు తప్పనిసరి



అల్లం పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తదితరులు

దుంబ్రిగుడ: రైతులు ఈ–క్రాప్ నమోదు తప్పనిసరి చేసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా సహాయ సంచాలకులు శ్రీనివాస్ చెప్పారు. మండలంలో అరమ పంచాయతీలో ఆయన శనివారం పర్యటించి, పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ–క్రాప్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ–క్రాప్‌పై అవగాహన కల్పించారు. సస్యరక్షణ చర్యలు, పంటల సాగుపై రైతులకు పలు సూచనలిచ్చారు. ఏవో నీలవేణి, హార్టికల్చర్ అసిస్టెంట్ నీలకంఠం, రైతులు పాల్గొన్నారు.

రహదారి పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ భాగ్యవతి తదితరులు

ముంచంగిపుట్టు: కిరంబో నుంచి దొమినిపుట్టు గ్రామం వరకు జరుగుతున్న గ్రావెల్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి అన్నారు. మండలంలోని వనుగుమ్మ పంచాయతీ కిరంబో, డొమినిపుట్టు గ్రామాలకు రూ.50లక్షలు ట్రైబల్ వెల్ఫేర్ నిధులతో జరుగుతున్న గ్రావెల్ రహదారి పనులను వైస్ ఎంపీపీ, ఎంపీడీవో రమేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ జబ్బర్‌లు శనివారం పరిశీలించారు. వర్షాలు వల్ల రెండు గ్రామాల గిరిజనులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారని, అధికారులు వెంటనే పనులను వేగవంతం చేసి గిరిజనులు రవాణా కష్టాలు తీర్చాలని అధికారులను వైస్ ఎంపీపీ భాగ్యవతి కోరారు.

విస్తారంగా జీడిమామిడి సాగు

- పెరుగుతున్న విస్తీర్ణం
- రైతు భరోసాతో పెట్టుబడి సాయం
- ఆనందంలో రైతులు



పిండెదశలోని జీడిమామిడి తోట (ఫైల్)



సీజన్‌లో సేకరించిన జీడిమామిడి పిక్కలు, పండ్లు (ఫైల్)

రాజవొమ్మంగి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోడు భూములపై గిరిజనులకు సాగు హక్కు పత్రాలు కల్పించింది. దీంతో గిరిపుత్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. పోడు భూముల్లో జీడిమామిడి, ఇతరత్రా పంటల సాగు చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 60వేల ఎకరాల్లో జీడి మామిడి సాగులో ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. రంపచోడరం , చింతూరు డివిజన్లలో దాదాపు 30వేల ఎకరాల మేర కొండ పోడు భూములు పంపిణీ చేయగా, ఆ భూముల్లో నేడు విరివిగా జీడిమామిడి తోటలు సాగవుతున్నాయి. మరో వైపు గిరిజనులను జీడి మామిడి తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తు ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధిదారులను గుర్తించి అధికారులు ఉచితంగా జీడిమామిడి అంట్లు సరఫరా చేస్తున్నారు. మొక్క నాటడంతో పాటు రక్షణ కంచెలు, వాటరింగ్ పనుల కోసం ప్రభుత్వం మూడేళ్ల పాటు దశలవారీగా నిధులు సమకూరుస్తోంది. దీంతో పోడు భూములపై పట్టాలు పొందిన వారు వెంట వెంటనే ఆ భూముల్లో హైబ్రిడ్ జీడిమామిడి అంట్లు నాటి అవి ఏపుగా పెరిగేందుకు కృషి చేస్తున్నారు. గిరిజనులు తమ ప్రాంతాల్లోనే పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. జీడి మామిడి తోటల పెంపకంపైనే దృష్టి సారిస్తున్నారు. కేవలం జీడిమామిడి తోటల పెంపకమే కాకుండా అంతర పంటగా బర్లీ పొగాకు, కొర్రలు, సామలు సాగు చేస్తు ఆదివాసీలు అదనపు ఆదాయం పొందుతున్నారు. పోడు భూముల్లో సాగుకు ప్రభుత్వం రైతు భరోసా పెట్టుబడి సాయం అందజేస్తుండడంతో గిరిజన రైతులు వివిధ రకాల పంటల సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు. పోడు భూముల్లో జీడిమామిడి, చిరుధాన్యాల సాగుతో రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు.

పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు గాసి

అరకులోయ రూరల్: పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం ఉంటుందని మండల పార్టీ అధ్యక్షుడు కొర్రా గాసి అన్నారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. గ్రామస్థాయిలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్, డైరెక్టర్ గోపాల్, నాయకులు బాలరాజు, నర్సింగ్, కుమారి, సోమేష్, శెట్టి గోపాల్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

దూసరపాములో పారిశుధ్య పనులు



దూసరపాములో డ్రైనేజీలో పూడిక తొలగిస్తున్న సిబ్బంది

రాజవొమ్మంగి: మండలంలోని దూసరపాము గ్రామంలో సర్పంచ్ చీడి శివ ఆధ్వర్యంలో శనివారం పారిశుధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పేరుకపోయిన పూడికను తొలగించారు. పంచాయతీలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నట్టు ఆయన చెప్పారు. పూడిక తీసిన మట్టిని దూరంగా డంప్ చేస్తున్నామన్నారు. ముసలయ్య పాల్గొన్నారు.

ఎండుతున్న మొక్కలు.. పట్టించుకోని అధికారులు



రాజవొమ్మంగి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో కోతులు పెకిలించడంతో నేలరాలిన కొబ్బరి మొక్క



తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఎండిపోయిన కొబ్బరి మొక్క

అరకులోయటౌన్: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చేపట్టిన నా మట్టి– నా దేశం కార్యక్రమంలో విస్తారంగా మొక్కలు నాటారు. ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో నాటిన మొక్కలకు సంరక్షణ కొరవడిందని పలువురు చెబుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయంటున్నారు. ప్రభుత్వం మొక్కల సంరక్షణ నిర్వహణకు నిధులు కేటాయిస్తున్నప్పటికీ ఇంత అశ్రద్ధ వహించడం సరికాదని స్థానికులు చెబుతున్నారు. మొక్కల సంరక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

రాజవొమ్మంగి: నా మట్టి– నా దేశం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు కోతుల బెడద పట్టి పీడిస్తోంది. మొక్కలకు రక్షణ కంచె లేకపోవడంతో కోతులు ధ్వంసం చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. మండలంలోని జామ, బొప్పాయి, మామిడి తదితర ఉద్యాన పంటలతో పాటు పూలు, కూరగాయల తోటలు, పలు రకాల పంటల నష్టానికి కోతులే కారణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

సాయికుమార్‌కు అభినందనలు

సాక్షి, పాడేరు: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్‌సీపీ డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ భానావతు సాయకుమార్‌కు నియమించినట్టు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన డాక్టర్ సాయికుమార్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

సీటూ ధర్నా రేపు

అరకులోయ రూరల్: సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 21న పాడేరు కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు సంబంధించి ప్రచారం చేశారు. నాయకుడు భగత్‌రాం మాట్లాడుతూ పంచాయతీ పారిశుధ్య కార్మికుల సమస్యలపై ధర్నా చేస్తున్నామన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం



రాజ్‌మా విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎంపీటీసీలు విజయకుమారి, సన్యాసిదొర

జి.మాడుగుల: గిరిజన రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న రాజ్‌మా విత్తనాలతో వ్యవసాయాభివృద్ధి సాధించాలని జి.మాడుగుల, లువ్వాసింగి ఎంపీటీసీలు మత్స్యరాస విజయకుమారి, గబ్బాడి సన్యాసిదొర తెలిపారు. మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో పెదలువ్వాసింగి పంచాయతీకి చెందిన గిరిజన రైతులకు శనివారం 90శాతం సబ్సిడీపై రాజ్‌మా విత్తనాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటోందన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న రాజ్‌మా విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ కిముడు రాంబాబు, ఏఎంసీ డైరెక్టర్ అడపా బాబూరావు, మండల సచివాలయ కన్వీనర్ కళ్యాణం, నాయకులు సత్యనారాయణ, సూర్యప్రకాశ్‌నాయుడు, బంగార్రాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు జీవన్, మణికంఠ, బేబిరత్నం తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తులు

దుంబ్రిగుడ: మండలంలోని సొవ్వ పంచాయతీ పనసవలస, అరకు పంచాయతీల్లోని అంగన్‌వాడీ కార్యకర్త, అరమ పంచాయతీ జుర్రిపాడు, కించుమండ, సొవ్వ పంచాయతీల్లో అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీ ఉన్నాయని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో నీలిమ కోరారు. ఆయా పోస్టులకు అభ్యర్థులు 21 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని, స్థానిక నివాసం ఉండాలని, పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులుగా పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీ లోగా దరఖాస్తులను సీడీపీవో కార్యాలయంలో గాని నేరుగా గాని అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు సీడీపీవో కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

ముంచంగిపుట్టు: మండలంలోని జోడిగుమ్మ, పాత సింధిపుట్టు, తాంగుల, సరియాపల్లి, బాబుశాల, చంపాపుట్టు, మత్స్యపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీ ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో ఎం.వరహాలమ్మ కోరారు.

పెదబయలు: మండలంలోని వనభంగి పంచాయతీ జడిగుడ అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీ ఉన్న ఆయా పోస్టుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో రాజేశ్వరి ఒక ప్రకటనలో కోరారు.

అల్లుకున్న నిర్లక్ష్యం



భీంపోల్ గ్రామ సమీపంలోని విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న పొదులు

అనంతగిరి: విద్యుత్‌శాఖ అధికారులకు నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్షంగా నిలుస్తోంది. మండలంలోని భీంపోల్ గ్రామ సమీపంలోని 33/11 కేవీ విద్యుత్ తీగలకు పొదులు అల్లుకుని, ప్రమాదభరితంగా మారాయి. రోడ్డుకు ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభంపై పిచ్చిమొక్కల పొదులు అల్లుకోవడంతో అటువైపుగా చిన్నారులు, పశువులు వెళ్లిన విద్యుత్ ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఎప్పటికప్పుడు జంగిల్ క్లియన్స్ చేయకపోవడంతో స్తంభాలపైకి తీగలకు పొదులు అల్లుకుంటున్నాయి. దీంతో ప్రమాదంతో పాటుగా విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి, జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

ఎండుతున్న పొలాలు..ఆందోళనలో రైతులు

- వరుణుడి కరుణ కోసం రైతుల ఎదురు చూపులు



దూసరపాము శివారు భూముల్లో ఎండిపోతున్న వరిపంట

రాజవొమ్మంగి: మండలంలో వర్షాలు కురవకపోవడంతో పలు చోట్ల వరి చేలు ఎండుతూ దర్శనమిస్తున్నాయి. ఇప్పటికే పచ్చగా కళకళలాడుతు ఉండాల్సిన వరి పొలాలు రంగు మారున్నాయి. మండలంలో వరి సాగు సాధారణ విస్తీర్ణం 5,600 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 3000 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు పడినట్లు స్థానిక వ్యవసాయాధికారి రమేష్ నాయుడు తెలిపారు. వర్షాలు కురపోవడంతో పలు ప్రాంతాల్లో నాటిన వరి పైరు ఎండిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో దాదాపు 11 రోజులుగా ఆశాజనకంగా వర్షాలు కురవలేదని ఆవేదన చెందుతున్నారు. వరుణుడి కరుణ కోసం రైతులు ఆశగా ఆకాశం వైపు చూస్తున్నారు.



రేవళ్లు, పెదమాకవరంలో విజేతలకు గెలుపు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు



పెదకోడాపల్లి సర్పంచ్‌గా గెలిచిన చిట్టిబాబుకు గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న అధికారులు

మన్యంలో ప్రశాంతంగా ఉప ఎన్నిక

అల్లూరి సీతారామరాజు జిల్లాలో శనివారం జరిగిన ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైంది. ఏజెన్సీలో అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు పూర్తి చేసి సాయంత్రానికి ఉప ఎన్నికల ఫలితాలను అధికారులు వెల్లడించారు. విజేతలకు గెలుపు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఉప ఎన్నికల్లో భాగంగా అరకు నియోజకవర్గం పెదబయలు మండలం పెదకోడాపల్లి, పాడేరు నియోజకవర్గం జీకే వీధి మండలం సీలేరులో సర్పంచ్ స్థానాలను వైఎస్సార్‌సీపీ మద్దతు తెలిపిన అభ్యర్థులు బట్టి చిట్టిబాబు, పాంగి దుర్జో విజయం సాధించారు. మన్యంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగేలా పోలీసు, అధికార యంత్రాంగం అన్ని జాగ్రత్తలు తీసుకుంది.



పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



రిటర్నింగ్ అధికారితో గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న సీలేరు సర్పంచ్ దుర్జో



కారం సుబ్బమ్మ



శశిభూషణ్ నాయుడు



సీలేరులో ఓటు వేసేందుకు వెళ్తున్న వృద్ధుడు



సీలేరులోని పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు



చింతపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు



సీలేరు పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు

నూకాలమ్మతల్లి గుడి నిర్మాణం ప్రారంభం



నూకాలమ్మతల్లి గుడి పనులు చేస్తున్న దృశ్యం

గొలుగొండ: స్థానిక పంచాయతీలో నూకాలమ్మతల్లి గుడి నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పనులను సర్పంచ్ కసిపల్లి బుజ్జి ప్రారంభించారు. దీని నిర్మాణానికి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కృషితో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రూ.10 లక్షలు మంజూరయ్యాయి. గ్రామస్తుల ఆరాధ్య దైవం కావడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో పనులు పూర్తి చేసి భక్తుల దర్శనం కోసం ఆలయాన్ని అందుబాటులో ఉంచుతామని సర్పంచ్ తెలిపారు.

స్తంభించిన సెల్ సిగ్నల్స్‌తో ఇక్కట్లు

మారేడుమిల్లి : మండల కేంద్రంలోని గడిచిన నాలుగు రోజులుగా బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సేవలు పనిచేయడం లేదు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌లో సాంకేతిక లోపం వల్ల కీప్యాడ్ ఫోన్లలో సెల్ సిగ్నల్స్ పనిచేయడం లేదు. కేవలం ఆండ్రాయిడ్ ఫోన్‌లోని 3జీ నెట్‌వర్కు మాత్రమే పనిచేస్తుంది. తరచూ బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సేవలు స్తంభిస్తున్నాయని అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న న్యాయమూర్తి గంగరాజు

అనకాపల్లిటౌన్: విద్యార్థి దశ నుంచే చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి గంగరాజు, మూడో అదనపు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శివకిరణ్ తెలిపారు. స్థానిక దాడివీరునాయుడు డిగ్రీ కళాశాలలో మండల న్యాయసేవ సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉండడం వల్ల విద్యార్థుల్లో సత్‌ప్రవర్తన అలవడడంతో పాటు సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. నేరం చేసినా, నేరానికి సహాయపడినా శిక్షతప్పదన్నారు. రాజ్యాంగంపట్ల అందరూ అవగాహన పెంచుకోవాలని, హక్కులతోపాటు విధులను తెలుకోవాలని సూచించారు.తల్లిదండ్రులను ప్రేమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.రమేష్, కోర్టు సిబ్బంది జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల హక్కుల కమిషన్ సభ్యుడి పర్యటన రేపు

కొయ్యూరు: మండలంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం సోమవారం పర్యటించనున్నట్టు బాలల హక్కుల పరిరక్షణ ఫోరం కన్వీనర్ అచ్యుత్, జిల్లా కన్వీనర్ లవకుశ శనివారం చెప్పారు. పర్యటనలో భాగంగా కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాల, కేజీబీవీలను పర్యటిస్తారని పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

యంత్ర సాయంతో వరినాట్లు

రాంబిల్లి: యంత్ర సాయంతో వరినాట్లు వేయడం ద్వారా ఖర్చు తగ్గి సమయం ఆదా అవుతుందని ఏవో సి. సుమంత అన్నారు. శనివారం మామిడివాడలో పి. సూర్యనారాయణ యంత్ర సాయంతో వరినాట్లు వేశారు. ఈ ప్రక్రియను ఏవో సుమంత పరిశీలించారు. యంత్ర సాయంతో వరినాట్లు వేసేందుకు రూ.4వేలు ఖర్చు అవుతుందని, 15 కేజీలు విత్తనం సరిపోతుందన్నారు. కూలీల సమస్యను అధిగమించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సంతోషి, ఎంపీఈవో రామారావు, వీఏఏ ప్రశాంతి పాల్గొన్నారు.